క్లుప్తంగా

కరెంటు ఉండని ప్రాంతాలు

ఉప్పల్: ఉప్పల్ కళ్యాణపురి 11కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఉప్పల్ కళ్యాణపురి, అంబేడ్కర్‌నగర్, అమీనా కాంప్లెక్స్, జావేద్‌నగర్, బ్యాంక్ కాలనీ, ఇందిరానగర్, సీతారామ కాలనీ, ఈస్ట్ కళ్యాణపురి, నార్త్ కళ్యాణపురి, రాఘవేంద్రానగర్, బాలాజీ ఎన్‌క్లేవ్, టీచర్స్ కాలనీ, అజ్మత్ నగర్, విసాసత్ ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

11 కేవీ ఘట్‌కేసర్ ఫీడర్ పరిధిలో..

33 కేవీ ఉప్పల్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ, బీరప్పగడ్డ, ఓల్డ్ భరత్‌నగర్, న్యూ భరత్‌నగర్, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, కావేరినగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

ఉప్పల్: వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఉప్పల్‌లో టీఎస్ ఎస్‌పీడీసీఎల్ హబ్సిగూడ సర్కిల్ ఆధ్వర్యంలో సమస్యలను చెప్పుకునేందుకు వీలుగా సెంట్రలైజ్డ్ సర్కిల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఎస్ఈ రాముడు తెలిపారు. విద్యుత్ అంతరాయం, ఓల్టేజీలో హెచ్చుతగ్గులు, బిల్లింగ్ సమస్యలు ఇతర ఏ సమస్యలైనా ఫోన్: 94910 39018కు తెలియజేయవచ్చు. వీటితో పాటు రెగ్యులర్‌గా ఫ్యూజ్ ఆఫ్ కాల్ నంబర్లు యథావిధిగా పనిచేస్తాయని తెలిపారు.

ఫ్యూజ్ ఆఫ్ కాల్.. ఫోన్ నంబర్లు

హబ్సిగూడ 94901 53524, **నాచారం:** 94901 53525, **మల్లాపూర్:** 73822 99012, **ఉప్పల్:** 94901 53530, **బోడుప్పల్:** 94901 53532, **చిలుకానగర్:** 73822 98965, **రామంతాపూర్:** 94901 53532, **సైనిక్‌పురి:** 94901 53548, **కుషాయిగూడ:** 94901 53550, **యాప్రాల్:** 94901 53555, **చర్లపల్లి:** 83310 43125, **ఏఎస్‌రావునగర్:** 94935 86559, **పీర్జాదిగూడ:** 89859 68264, **నారపల్లి:** 94910 30107 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

ఉప్పల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అన్నారు. జీహెచ్ఎంసీ రీసోర్స్‌పర్సన్స్‌తో కలిసి బుధవారం బస్తీల్లో పర్యటించారు. ప్రతి ఒక్కరికీ కంటి వెలుగు పథకాన్ని వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీతారామకాలనీ అధ్యక్షుడు గూడురు రమేష్, నాయకులు జగన్, కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించండి



వాహనాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

గౌతంనగర్: వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మల్కాజిగిరి సాయినగర్‌లో క్రిష్ణసాయి హీరో మోటర్స్‌లో నూతనంగా మార్కెట్‌లోకి వచ్చిన హీరో ఎక్స్ హోమ్ 110 సీసీ వాహనాన్ని ఆయన స్థానిక కార్పొరేటర్ మేకల సునీతయాదవ్‌తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్రిష్ణసాయి మోటార్స్ డైరెక్టర్ నవీన్‌కుమార్, మేనేజర్ వేణుమాధవ్, ఏరియా మేనేజర్ మనీష్‌జైన్, నాయకులు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్పొరేటర్ శ్రీవాణి జన్మదిన వేడుకలు



రామంతాపూర్: వార్డు కార్యాలయంలో డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావు జన్మదిన వేడుకలను బుధవారం బీజేపీ కార్యకర్తలు, నేతలు, కాలనీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలువురు నేతలు, కార్యకర్తలు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావు, నాయకులు కుమారస్వామి, సంతోష్, రేవు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలకు పరిష్కారం

కుషాయిగూడ: కాలనీలో సమస్యలను తెలుసుకునేందుకు డివిజన్ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి బుధవారం పర్యటించారు. కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నామని, పలుచోట్ల డ్రైనేజీ తరచూ పొంగి పొర్లడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతానన్నారు.

మహా ముస్తాబు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కీసరగుట్ట సిద్ధం

- నేటి నుంచి 21వ తేదీ వరకు శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి ఆలయ జాతర
- ఆరు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ముస్తాబైన శైవక్షేత్రం
- యాత్రికులు, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు



కీసర: ప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్టలోని శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో నేటి నుంచి 21 తేదీ వరకు ఆరు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. టీటీడీ వేద పాఠశాల ఆచార్య పుల్లేటీకుర్తి గణపతి శర్మ ప్రధాన సంధాన కర్తగా వైదిక కార్యక్రమాలు జరుగుతాయి. ఉదయం 11 గంటలకు ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ దంపతులచే విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, రుత్విక్‌వరణము, యాగశాల ప్రవేశము, అఖండ జ్యోతి ప్రతిష్ఠాపనము తదితర కార్యక్రమాలను నిర్వహిస్తారు. అదే విధంగా సాయంత్రం 4 గంటలకు అగ్ని ప్రతిష్ఠాపన, బేరిపూజ, ధ్వజారోహణ, ద్వాత్రింశతి రాగాలాపన, హారతి, రాత్రి 7 గంటలకు త్రపుష్పం, పరాకస్తవం, తీర్థప్రసాద వినియోగము, 8 గంటలకు శ్రీస్వామివారిని కీసరగుట్ట నుంచి కీసర గ్రామం వరకు ఊరేగింపుగా తీసుకువస్తారు.

5 లక్షల మంది వస్తారని అంచనా...

కీసరగుట్ట జాతరకు 5 లక్షల మంది వరకు యాత్రికులు వస్తారని అధికారులు, ఆలయ సిబ్బంది అంచనా వేస్తున్నారు. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. కలెక్టర్ అమయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ కమిటీల అధికారులు వారి వారి పనులను ముమ్మరంగా పూర్తి చేశారు. పోలీసులు, పారిశుద్ధ్య సిబ్బంది, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య, విద్యుత్ తదితర విభాగాల అధికారులంతా విధుల్లో నిమగ్నమయ్యారు.

పరిశోధనల ఫలాలు సామాన్యులకు అందాలి



సావనీర్‌ను విడుదల చేస్తున్న ముఖ్యఅతిథి ప్రొఫెసర్ అవినాష్ చంద్ర పాండే తదితరులు

ఉప్పల్: పరిశోధనల ఫలాలు సామాన్యులకు అందేవిధంగా ఉండాలని ఐయూఏసీ డైరెక్టర్ న్యూఢిల్లీ ప్రొఫెసర్ అవినాష్ చంద్ర పాండే అన్నారు. ఉప్పల్‌లోని జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ(ఎన్‌జీఆర్ఐ) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 34వ ఇండియన్ సొసైటీ ఆఫ్ మాస్ స్పెక్ట్రోమెట్రీ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డా.ప్రకాశ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. న్యూక్లియర్ వంటి వివిధ రంగాల్లో మాస్ స్పెక్ట్రోమెట్రీ పరికరం, దాని అవసరంపై యువ శాస్త్రవేత్తలకు వివరించారు. భూమి, మహాసముద్రం, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, నానో మెటీరియల్, బయోమాలిక్యూల్స్ తదితర అంశాలపై సదస్సులో చర్చించారు. కార్యక్రమానికి వివిధ సంస్థలకు చెందిన 150 మంది పరిశోధకులు హాజరయ్యారు. అనంతరం ఇండియన్ సొసైటీ ఆఫ్ మాస్ స్పెక్ట్రోమిటీ(ఐఎస్ఎంఎఎస్) లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను ప్రొఫెసర్ కె.గోపాలన్, డా.ఆర్ శ్రీనివాస్‌శర్మ, డా.ఆర్. శ్రీనివాస్, డా. వీవీ రామారావు, మాస్ స్పెక్ట్రోమెట్రిస్ట్ అవార్డులను డా.ఎం.మోహనకృష్ణరెడ్డి, డా.యుకె పాండే, డా.శాంత కుమారి, యంగ్ సైంటిస్టు అవార్డు డా.వివి త్రినాథ్‌లకు ముఖ్య అతిథి చేతులమీదుగా అందజేశారు.

నేడు వినాయక్‌నగర్‌లో ప్రజాగోస-బీజేపీ భరోసా

మౌలాలి: బీజేపీ అధిష్టానం తలపెట్టిన ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమాన్ని గురువారం వినాయక్‌నగర్ రోడ్డు నంబర్-16లోని కార్యాలయంలో నిర్వహిస్తామని బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఓంప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ, వక్తభక్క నాగరాజు హాజరవుతారన్నారు. రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్, బూత్‌స్థాయి నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

అభినందనలు



మచ్చ శ్రీనివాస్‌కు అభినందనలు తెలుపుతున్న మేడ్చల్ జిల్లా వైశ్య సంఘం ప్రతినిధులు

కుషాయిగూడ: అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్(హాకా) చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మచ్చ శ్రీనివాస్‌ను మేడ్చల్ జిల్లా వైశ్య సంఘం ప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి భవిష్యత్‌లో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వేమిశెట్టి విక్రమ్‌కుమార్, గంప కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు సారా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుష్మస్వరాజ్ జయంతి



మౌలాలి: బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లెల రవియాదవ్ ఆధ్వర్యంలో బుధవారం మౌలాలిలో మాజీ కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్ జయంతిని నిర్వహించారు. అనంతరం ఆమె చిత్రపటానికి నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక మహిళా మోర్చా నాయకులు, మహిళా సంఘాల నాయకులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు గంగిశెట్టి నర్సింహగౌడ్, వసంశెట్టి శ్రీనివాస్, ఈగ లావణ్య, పద్మ, జయమ్మ, సుశీల, చైతన్య, సుమలత, కవిత, సుజాత, వసంత, స్వప్న, శాలిని, దమయంతి, నాగరాణి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే దాడులా..?



బండారు పవన్‌రెడ్డిని పరామర్శిస్తున్న బండి సంజయ్

మేడిపల్లి అధికార పార్టీ చేసే తప్పులను ప్రశ్నించినందుకే కార్యకర్తలపై పోలీసులను ఉసిగొల్పి దాడులకు పాల్పడుతున్నారని తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ అన్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీచైతన్య కళాశాల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా చేస్తున్న సందర్భంగా పోలీసుల దాడిలో గాయపడిన బీజేవైఎం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బండారు పవన్‌రెడ్డిని బుధవారం మేడిపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రభుత్వ అధికారుల్లా కాకుండా కేసీఆర్ ఏజెంట్లుగా పనిచేయడం సరైంది కాదన్నారు. బీజేపీ నేతలు పెద్ది మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి.విక్రమ్‌రెడ్డి, సామల పవన్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నాచారం ఇన్‌స్పెక్టర్‌గా నందీశ్వర్‌రెడ్డి



మల్లాపూర్: నాచారం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా నందీశ్వర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన సైబర్ క్రైమ్ పీఎస్ నుంచి బదిలీపై నాచారం పీఎస్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు, కాలనీవాసులు సహకరించాలని కోరారు.

నివాళి



ఎంఎల్ మూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్

అల్వాల్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎంఎల్ మూర్తి సంతాప సభను వెంకటాపురంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ నాయకులు నిమ్మ అశోక్‌రెడ్డి, పద్మారావు, చంద్రశేఖర్, సీఎల్ యాదగిరి, సంజీవ్‌కుమార్, సూర్యప్రకాష్‌రెడ్డి, శ్రీనివాస్, పవన్‌కుమార్, శివకుమార్, ఓంకార్, వీనస్‌మేరి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత మనసుతో చదవండి



పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: పరీక్షలంటే భయపడాల్సిన పనిలేదని, మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత మనసుతో చదువుకోవాలని కార్పొరేటర్ ప్రభుదాస్ పదో తరగతి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులను బుధవారం ఆయన కలిశారు. లయన్స్ క్లబ్ సహకారంతో ఉదయం అల్పాహారం, ఎనర్జీ డ్రింక్స్ సమకుర్చారు. ఆయన మాట్లాడుతూ ఒత్తిడికి గురికాకుండా ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో లయన్ మల్లేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



హబ్సిగూడ: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కష్టపడి పనిచేయాలని ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా సోహెల్ ఆదేశాల మేరకు బుధవారం పలువురికి నియామక పత్రాలను అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్ చైర్మన్‌గా రామంతపూర్ డివిజన్ చెందిన షేక్ జంగీర్‌బాబాను నియమించారు. బీ బ్లాక్ చైర్మన్‌గా హౌసింగ్ బోర్డ్ డివిజన్‌కు చెందిన మహమ్మద్ జహీర్‌ను నియమించారు. ఉప్పల్ డివిజన్ మైనార్టీస్ చైర్మన్‌గా ఉప్పల్ డివిజన్‌కు చెందిన గజ్జెల రాజుకు నియామక పత్రాలను అందజేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మైనార్టీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కిషన్‌నాయక్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఆత్మహత్య

మేడిపల్లి: మద్యం మానేయాలని చెప్పినందుకు ఓ కానిస్టేబుల్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం బోడుప్పల్ చెంగిచెర్ల ఎమ్ఎల్ఆర్ కాలనీలో రాథోడ్ తారాసింగ్(47) నగరంలోని హెడ్ క్వార్టర్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మద్యం తాగి కుటుంబ సభ్యులతో గొడవ పడుతున్నాడు. మంగళవారం రాత్రి మద్యం మానేయాలని భార్య చెప్పడంతో ఆమెతో గొడవపడ్డారు. ఆమె తన తల్లిగారి ఇంటికి వెళ్లింది. దీంతో బెడ్‌రూంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతిచెందిన బాల్‌సింగ్

కుషాయిగూడ: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఉప్పల్, చిలుకానగర్‌లో నివసించే లకావత్ బాల్‌సింగ్(44) ఓ ప్రైవేటు సంస్థలో సెక్యూరిటీ గార్డ్. బైక్‌పై అశోక్‌నగర్ నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వైపు బుధవారం రాత్రి వస్తుండగా ఎదురుగా వచ్చిన బైక్ అదుపుతప్పి అతడి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో తీవ్రగాయాలపాలై రోడ్డు పక్కన పడిపోయాడు. పోలీసులు 108 వాహనంలో గాంధీ ఆసుపత్రికి తరలించగా చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య భద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ షఫీ తెలిపారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివి



సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో మంత్రి చామకూర మల్లారెడ్డి

మేడిపల్లి: సంఘ సంస్కర్త, దురాచారాలను రూపుమాపిన బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి కొనియాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హనుమాన్ దేవాలయం వద్ద మేడిపల్లి సేవాలాల్ సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రి చామకూర మల్లారెడ్డి, ఆర్‌టీఐ కమిషనర్ శంకర్‌నాయక్, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి హాజరై సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి నివాళులర్పించారు. జంట కార్పొరేషన్ల డిప్యూటీ మేయర్లు కుర్ర శివకుమార్ గౌడ్, కొత్త లక్ష్మిరవిగౌడ్, పోచారం వైస్ చైర్మన్ రెడ్యానాయక్, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు బంజారా నాయకులు, సేవాలాల్ సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

అల్వాల్/గౌతంనగర్: సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని కానాజీగూడలోని జైసేవాలాల్ లేబర్ అడ్డా వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. గిరిజన బిడ్డల ఆరాధ్య దైవం, గిరిజనులను ఏకతాటిపై తీసుకువచ్చిన సద్గురు సేవాలాల్ సేవలు మరువలేనివని ప్రజాగాయకుడు గద్దర్, స్థానిక కార్పొరేటర్ సబితకిషోర్ అన్నారు. అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ అంబికాగౌడ్, స్థానిక నిర్వాహకులు గోపాల్‌నాయక్, సంపత్, అనిల్‌రాజు, రవి, మున్యానాయక్, బలరాం నాయక్, తిరుపతి నాయక్, బాబునాయక్, హరియా, హరి తదితరులు పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో..

మల్లికార్జున నగర్‌లో గోరుసేన ఆధ్వర్యంలో గణేష్ నాయక్ నేతృత్వంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. టీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, రాజు నాయక్, గోపాల్‌నాయక్, తారాసింగ్, పవార్, బంకాత్, శంకర్, పట్టపత్‌రాజు, పువ్వార్, లక్ష్మీబాయి, శంకరమ్మ ఉన్నారు.

సింగం చెరువు తండాలో..

మల్లాపూర్: సింగం చెరువు తండాలో పీరు నాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. నాయకులు వాసుదేవ్‌గౌడ్, కుంటి కృష్ణ, భాస్కర్, పీఆర్ ప్రవీణ్, శ్రావణ్, రఘు, రమేష్, సింగం చెరువు తండా ప్రతినిధులు శంకర్‌నాయక్, లింగానాయక్, ఆనంద్‌నాయక్, రమణ, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



కానాజీగూడలో సేవాలాల్ జయంతిలో ప్రజాగాయకుడు గద్దర్, కార్పొరేటర్ సబితకిషోర్



మల్లికార్జుననగర్‌లో..

సమస్యలపై నిరంతర పోరాటం



గడప గడప కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నేతలు

బోడుప్పల్: సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ 28వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనసాని కాలనీ, పెంటారెడ్డి కాలనీ, సుభాష్‌నగర్, ఎస్సీ బస్తీల్లో ఇంటింటికీ తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకున్నట్లు వెల్లడించారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్‌గౌడ్, నేతలు వెంకటేశ్‌గుప్త, రాపోలు ఉపేందర్, హరినాథ్‌రెడ్డి, విశ్వంగుప్త, దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వం.. 'డబుల్' దగా

ఉప్పల్: పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానంటూ అమాయక ప్రజలను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ సర్కిల్ ఎ.బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి ధ్వజమెత్తారు. చిలుకానగర్ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ, మండే మార్కెట్ తదితర ప్రాంతాల్లో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని టీపీసీసీ ప్రతినిధి మేకల శివారెడ్డితో కలిసి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలో ఏ ఒక్క పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వకుండా మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. స్థానిక నాయకులు బాలరాజు, తెల్కల మోహన్‌రెడ్డి, బాకారం లక్ష్మణ్, అరుణ్, జలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.



చిలుకానగర్ డివిజన్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ధర్మభిక్షంగౌడ్ సేవలు భేష్



ధర్మభిక్షంగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తూ..

గౌతంనగర్: స్వాతంత్య్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్ జయంతిని మల్లికార్జున నగర్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ గీత పనివారల సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.యాదయ్యగౌడ్ మాట్లాడుతూ ధర్మభిక్షంగౌడ్ అఖిల భారత గీత పనివారల సంఘం వ్యవస్థాపకుడిగా, ప్రజల మనిషిగా గొప్ప పేరు తెచ్చుకున్నారన్నారు. సంఘం నాయకులు ఎ.నిరంజన్‌గౌడ్, టి.సాయిగౌడ్, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి, జి.రాములు, ఎం.లింగం, కే.ప్రేమ్‌కుమార్, బి.మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



పనులను పరిశీలిస్తున్న మేయర్ సామల బుచ్చిరెడ్డి

బోడుప్పల్: దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. 15, 16 డివిజన్ల పరిధిలోని టెలిఫోన్ కాలనీలో రూ.75 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులను ఆయన బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా తాగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డీఈఈ శారద, టెలిఫోన్ కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్, నాయకులు రాపోలు వీరారెడ్డి పాల్గొన్నారు.